



# పరిపూర్ణ

వెండను తాకి చూసుకుంది.

ప్రక్కన తొట్టిలోకి చూచింది. ఖాళీగా ఉన్నాయి.

"నన్నెందుకు బ్రతికించారు డాక్టర్ ?"

నెమ్మదిగా నవ్వాడు డాక్టర్ శ్రీనివాసరావ్.

అంత చీకటిలోనూ హాయి అనిపించింది సరళకు ...

"నవ్వుతా రెందుకూ ?"

"మీరు ఎక్కువగా మాట్లాడకూడదు సరళా! బాగా విశ్రాంతి తీసుకోండి. మీరు లేచి తిరగడం మొదలెట్టిన తరువాత బోలెడు మాట్లాడు కుందాం. ఏం ? సరేనా—"

గొంతులోని అనునయానికి అతడి కళ్ళు ఒప్పు కోగా అర్థమయినట్లుండీ కాకుండిన దేనికోసమో ప్రయత్నిస్తూ కళ్ళు మూసుకుంది సరళ.

వార్డు వదిలి తనగదిలోకి నడిచాడు శ్రీనివాసరావు.

"నన్నెందుకు బ్రతికించారు డాక్టర్ ?"— అదీ సరళ ప్రశ్న. మరొకప్పు డయితే—

"ఎందుకు బ్రతికించాను ? మీకు బ్రతకాలని వుందని కాదు. నేను పేరుమోసిన సర్జను లేదు; .... వుంది. ఎందుకు బ్రతకాలి ?— బ్రతకాలి ! అంతే!—తెలియనంతకాలం ఏదో ఎప్పుడో వస్తుందని బ్రతకాలి. ఎందుకు బ్రతకాలో తెలిస్తే, బాట చివర ఏదో ఒకటి ఉంటే, అంత కన్న ఏం కావాలి—అందుకోసం బ్రతకాలి. బ్రతుకొక దీక్ష, తపస్సు. అయినా మనస్సు పూర్తిగా దేన్నీ కాదనలేదు. తయుమ్ము తెచ్చిన సందేహాలు తలుపు తడుతుంటే మనోబలం కదుల్తుంది. ఎత్తెక్కిన కొలదీ లోతు భయం ఎక్కువ. దీక్ష తీవ్రమయిన కొలదీ అనుమానాలు పెరుగు తుంటాయి. ఆశ అకుపచ్చదనం అరిగిపోవడానికి నలభై ఏళ్ల గ్రీష్మం చాలదన్నది, నా అనుభవం— "భవిష్యత్తులో ఎప్పుడూ కూడా నన్ను కలవడానికి గాని, నాతో మాట్లాడడానికి గాని, నాకు ఉత్తరం రాయడానికి గాని ప్రయత్నించవద్దని ప్రార్థించిన"— ...సం నేను బ్రతుకు తున్నాను సర ... యిదంతా వృథాకావచ్చు: మూర్ఖత్వ ... ఆకాశాన్ని అరచేతిలో పెట్టగలి ... చూస్తే కాలిముందర రాయి ... ంతా ఒక గందర గోళం; ... ంచేత, సరళా !

...ండి ...బతి





# వాకాటి పాండురంగరావ్

ంది నేను కాదు. బ్రతికింది మీరు. బ్రత
డి ! అంతే .... !!—అని సమాధాన మిచ్చి
ండేవాడు శ్రీనివాసరావు.

—అది వేలూరు.

* * *

అది మదరాసు.

మహాబలిపురానికి వెళ్ళే దారిలో గిండే తర్వాత
ొండచరియల ఆకుపచ్చదనం మధ్య ఆసుపత్రి.

ఆఖరుసారిగా తన వార్డులోని పేషెంట్లను
క్క దృష్టితో చూసింది, డాక్టర్ సరస్వతి.
రవాలేదు. అందరూ ప్రశాంతంగా నిద్రపోతూ
న్నారు. రాత్రి డ్యూటీ నర్సు ఏదో అల్లు
ంటూ కూచుంది.

"నర్స్ !" లేచి నిల్చుంది.

"నేను వెళ్తున్నాను. బెడ్ నెంబర్ పదకొండు,
ందేహ మనిపిస్తే ఫోన్ చెయ్యి—".

"అలాగే డాక్టర్."

బయటి కడుగు వేసింది. తెల్ల ఓవర్ కోటును
ీసి మడిచి కుడిచేతిమీద పడవేసుకుంది. చేతి
డియారంలోని రేడియం ముళ్ళు పదిన్నర
ూపెట్టాయి. క్వార్టర్స్‌వైపు వడిచింది,
ర్ సరస్వతి.

తలుపు తాళం తీసింది. లైటు వేసింది. చేతిలో స్కెతస్కోపునూ, తోలుసంచినీ మంచం మీదకు విసిరేసింది. మెత్తటి సోఫామీద కూల బడింది. కాళ్ళుజాపి, కళ్ళు మూసుకుంది.

పాదానికి తడిగా ఏదో తగిలితే గభుక్కున కళ్ళు తెరిచి వంగిచూచింది. తన కుడికాలికి ప్రద క్షిణాలు చేస్తూ గోముగా అరుస్తూవుంది 'రాణి'.

దానిని తీసి పక్కన కూచోబెట్టి మెడకింద దువ్వింది. కళ్ళు మూసుకుంది రాణి.

ఓ నిముషం తర్వాత కళ్ళు సగం తెరచి మూతి మీసాలు అల్లాలాడగా 'మావ్' అంది.

"ఏం .... ఆకలేస్తూందా" అని ప్రశ్నించిన సర స్వతికి—ఆపరేషన్ ఒకటి ఉండడంవలన ఆరోజు మధ్యాహ్నం తను భోజనం చేయలేదని గుర్తుక వచ్చింది.

లేచి, స్నానం చేసివచ్చి, స్టవ్ మీద పాలు కాచి ఫ్లాస్కులోకి పోసింది. బిస్కట్లు, నారింజ పండ్లు, పాలు, స్టూల్ మీద ఉంచుకుంది. రాణి నడుస్తున్న వృత్తాలకు స్టూల్ కేంద్రమయింది.

బయట కారాగిన శబ్ద మయింది. ఇంకొన్ని బిస్కెట్లూ, పండ్లూ తీసుకురావడానికి సరస్వతి లోపలికి వెళ్ళింది....

కివాచీ ఉండి కూడా బాట్లు ప్రతిధ్వ నాయి.

"వెధవ—దుర్మార్గుడు—శుంఠ ! .... ఆరోజే చెబుతే విన్నావా ? ఇలాటి మూడో రకం షికి ఎం. డీ. ఇచ్చారే వాళ్ల నేమనాలి ... .... ఈ వెధవ గుమ్మం ఒకటి—మరీ ఇంత గా ఏడుస్తుందేం ?—ఒహో, 'సప్పర్ లు. ఊ, కానీ ! .... ట్రాష్టుడు, ఇడియట్ ! కి తోడు ఆ మేట్రన్ ఒకృతి, చెప్పిన పని టీ చెయ్యదు—హుం ! నా ప్రాణానికి పుణఖా రావణుడూ ! ఛీ ఛీ ఛీ ! ..."

సరస్వతి బాకుతో అతి నేర్పుగా నారింజ కలు తీసి ఒక కాగితంలోకి పడేస్తున్నది.

"—లేకపోతే ఏవిటి ? నా పేషెంట్ల నెలా సుకోవాలో నాకు తెలీదూ ? ఆపరేషన్ య్యాలని నేనంటే నీ ఇష్టమంటాడు. గుండె హీనమో అనిమొత్తుకుంటే ఆపరేషనో రామ దా అంటాడు. దరిద్రుడు ! వాడీ ఆస్పత్రికి పరింటెండెంటుగా దాపరించిన రోజునే మన డ వాడితో పొత్తు కుదరదని నే చెప్పానా ? అపుడేమో వాడేదో బృహస్పతి — ధన్వంతరి ద్గుణాల ఖని అని నన్ను బుజ్జగించావు ..... మొహాన రాజీనామాలు కొట్టేసి పోదా టే రానన్నావు ... నిన్ను, నీ స్నేహాన్ని నమ్మి ందుకు ఈ ఛావంతా వచ్చింది ....నాల్గేళ్ల డి ఇక్కడుండి, ఈ లేబరేటరి, రీసర్చి, ష్టలు ఏర్పాటుచేసి ఛస్తున్నవాళ్లం ఇద్దరం టే, నాకన్న జూనియర్‌ని ఎక్కడో మదన నుండి ఇక్కడికి తీసుకొస్తారా ? హు ! సెలెక్షన్ కమిటీలలో ఇనపశెట్లూ, తద్దినం లా ఉన్నంతకాలం ఇది ఇంతే ....."

బంగారు అంచు కల్గిన వెడల్పాటి పింగాణి ంలో నారింజపండు తొనలనూ, బిస్కె హా ఉంచింది సరస్వతి.

ఆమె ప్రతి కదలికనూ ఓ కంట గమ స్తున్నాడు డాక్టర్ హరి. ఆ పళ్లెం అతడి దుంచిం దావిడ.

"నా కేమి అక్కరలేదు ! ....."

"పోనీ నారింజపళ్లిస్తాను, పట్టుకెళ్లి శారద ."

"ఇదిగో సరస్వతీ ! నీ ఫోజు చూస్తుంటే మహా చిరాకేస్తుంది. నేనలా అంత సీరి గా మాట్లాడుతుంటే నువ్వేదో చిన్న పిల్లా తుడిచి పారేసినట్లు—"

"అదేంమాట హరీ ? నువ్వు సర్జరీలో నా ష్ఠరువి !"

"మరి ఆ మధుమూర్తిగాడి గొప్పదన మేవిటి"—

"ఆయన విషయం యిపు డెందుకులే ..."

"ఆయన ... ఆయన ... ఆయన ! ఆడదంటే డివాడే ....గరికుడికి గౌరవం !" రెండు లా వెనక్కు ముడిచి కట్టుకుని తిరిగాడు

"హరీ ! నీతో, శారదతో వున్నట్లు చను ఇంకెవరితో ఉండగలను చెప్పు ?"

టాలున వచ్చి సరస్వతి ప్రక్కన కూర్చు

# పరిపూర్ణ

న్నాడు హరి ... "ఏవిటో సరస్వతీ ! నాల్గేళ్ల నుండీ లేబ్‌లో, వార్డులో, థియేటరులో కలిసి పని చేశాం కదా—నేనే సూపరింటెండెంటు నయి వుంటే నీకా ఛీఫ్ సర్జన్సీ వచ్చేదిగా—"

"డాక్టర్ మధుకి సర్జరీ తెలియదు కదూ—"

హరి కనుబొమలు చిట్లించాడు ... "అదే వచ్చిన చిక్కు ... అతడి చేయి మెరుపులా కాక పోయినా నిశ్చలతతో సాగుతుంది. ఇంతవరకూ ఒక్క కేసయినా ఫ్లగిరిపోలేదే ! .... అసలు నేను చెబుతున్నది మనిషిని గురించి .... "

"అయ్యో హరిగారూ ! మనిషి మన కనవ సరం. ఇది రోగుల శాల. కావలసింది వైద్యం. అది తెలిసినంతకాలం మనిషి ఎలా వుంటే మనకేం ? .... అదీకాక నాలుగు నెలల తర్వాత—ఇంకా, ఆ ఉద్యోగం ఆయనకు వెళ్లిపోయిందన్న భావం పోకపోవడం ఆరోగ్యం కాదు. కమిటీవాళ్లు ఎన్నుకుని రమ్మంటే అది ఆయన తప్పు కాదు. మదనపల్లిలో ఆయన కెంతో పేరుందిట !"

"అవునవును ... ఆయ నొక్కడే ఈ ఇలమీద సర్జను !!" అని హు మూతి ముడుచుకుంటే సరస్వతి లేతగా నవ్వింది.

"డామిట్ ! నువ్వేదో పెద్ద మాతృశ్రీలా మొహంపెట్టి నవ్వకు—నాకు ఒళ్లు మండిపోతుంది."

"సరేలేవోయ్ బాబూ ! నాకు నిద్దరొస్తుంది —పొద్దున ఆరింటికల్లా వార్డు కెళ్లాలి .... నువ్విహ దయచేయి ..."

—కారులో కూచుని తలుపు వేయబోతూ

> హరిదాసుగారు నాటి కథా కాలక్షేపం ముగిసిన తరువాత దక్షిణగా వచ్చిన డబ్బు లెక్కించుకొని తన శిష్యునితో ఇలా అన్నాడు: "చూశావు టోయ్. ఈవేళ పదిరూపాయల అణాకాసీ లభించింది. అంటే మన హరికథ అందరికీ నచ్చి నట్టేగా!"
>
> "దానికేమీ సందేహం లేదండీ కాని ఆ పదిరూపాయల నోటు ఇచ్చిన శెట్టిగారికి బ్రహ్మ చెముడు" అన్నాడు ఆశిష్యుడు.
>
> జి. దేవేందర్

అడిగాడు : "మీ తమ్ముడొస్తున్నాట్ట ?"

"అవునవును. ఇవాళే చెల్లాయినుండి ఉత్తరం వచ్చింది."

"పరీక్ష బాగా రాశాట్టనా ?"

"రాసేవుంటాడు, కాని, హరీ ! ఒక్కమాట."—

కారు కిటికీమీద రెండు మోచేతుల నానించి తల బయటకు పెట్టాడు.

"డాక్టర్లను పెళ్లి చేసుకున్నందుకు భార్యల నిలా శిక్షించాలా, హరీ ?"

"మరి పేషెంట్లో ?"

"దూషణలూ, వాగ్వాదాలూ పెట్టుకోక తిన్నగా ఇంటికి వెళ్లివుంటే గంట క్రింద చేరే వాడివి."

"నీ దగ్గరికి రావద్దంటున్నావు. అంతేగా ?"

"అదికాదు హరీ ... రోజల్లా ఒంటరిగా ఉండిన తర్వాత—భర్త పనికాగానే తిన్నగా తన దగ్గరికి రావాలని ఏ ఆడది కోరదు ?"

"ఓ ! తమరు 'డిప్లొమా—ఇన్—సైకాలజీ' కదూ ?" కారు బయలుదేర బోయింది.

"వెనకాల పళ్లున్నాయి, శారద కివ్వు ...."

కారు వెళ్లిపోయింది.

—సోఫా క్రిందినుండి బిక్కు బిక్కుమంటూ బయటకు వచ్చింది రాణి. రెండో పళ్ళెంలోని బిస్కెట్లు రెంటిని దానికి పడేసింది సరస్వతి. హాల్లో లైటు స్విచ్చి దగ్గరికి వెళ్లింది.

తల పైకెత్తి రాజారావుగారి ఫోటోకు మన స్సులో నమస్కరించింది. టేబుల్‌మీద ఉన్న ఉత్తరం తీసి మళ్లీ ఒకసారి చదివింది.

'..... చిరంజీవి జ్యోత్స్నకు వచ్చే నెల రెండున పుట్టినరోజు. అక్కయ్యా, నువ్వు తప్పకుండా రావాలి. నిన్ను రమ్మనమని ఆయన కూడా మరీ మరీ చెప్పారు .....'

—బళ్లో టీపార్టీకి రూపాయి కావాలని పరికిణీ నలుపుతూ నిల్చున్న గాయత్రి — ఇద్దరు పిల్లల తల్లి ! సరస్వతి కళ్లల్లో దీపాలు వెలిగాయి.

లైటార్పి పడక గదిలోకి వెళ్లింది.

పడుకుంది. మంచం కాలిదగ్గర రాణి మేను వాల్చింది.

—మూడు ఫర్లాంగుల కవతల 'శ్రీ నిలయం'లో మేడమీద పడకగదిలో—శారద మునివేళ్లతో అందిస్తున్న నారింజ తొనలను పెదవులతో అందుకున్నాడు హరి.

"పాపం ! సరస్వతి అంత ఇంట్లో ఒక్కతే."

"వాళ్ల తమ్ముడొస్తున్నాడులే—"

"ఏం తమ్ముడో లెండి ... పూజించి పాలించడానికీ, శిక్షించి లాలించడానికీ ఆడదానికి ఒకరుండితీరాలి .... "

"కాని సరస్వతిలో ఏదో ప్రత్యేకత ఉంది శారదా !"

"నిజంగావేనండీ ! లేకపోతే నాకన్న ముందు అంత బాగా మిమ్మల్ని తెలిసి కూడా మిమ్మల్ని నాకు ప్రసాదిస్తుందా—"

"సరస్వతి నా దృష్టితో ఎప్పుడూ చూడ లేను శారదా ! ఆమె, నాతోటి డాక్టరు. మా యిద్దరి పనే మా స్నేహం. మా స్నేహం మా

పనికి ముఖ్యం ...." ఆవులింఅని చాడు హరి.

"సరస్వతి చాల మంచి మనిషి !"

"చాల మంచి డాక్టరు కూడాను—" ఇంకో ఆవలింత.

"నిద్ర వస్తున్నట్టుంది, మీరలాగే నిద్ర పొండి."

"మరి నువ్వో—"

"మీ తర్వాత ... "

దేవతలు విని అసూయపడతారేమో నన్నంత నెమ్మదిగా ఆమె పాడుతుండగా నిద్రపోయాడతడు.

ఒడినుండి అతడి తలను అతి నెమ్మదిగా తీసి దిండుమీద ఉంచింది శారద. చాలసేపుదాక అతడి మొహం చూస్తూ పడుకుందామె.

* * *

"వైద్యశాల దేవాలయం వంటిది. ఇక్కడ—క్రమశిక్షణ, సహకారం—ఇవే భక్తి ప్రపత్తులు. ఆస్పత్రి గుమ్మంలోపలకు అడుగుపెట్టే ముందు ఎవరయినా సరే వ్యక్తిగతాభిప్రాయాలనే జోళ్లను గుమ్మంలో వదిలిపెట్టి రావాలి ....."

"వార్డుకి అర్జంటుగా వెళ్ళాలి డాక్టర్."

"మీ మాజీ సోల్జర్‌ని అరగంట ముందే నేను చూశాను. కట్లు తెంపుకుని పారిపోవాలని గోల పెడితే, పరుపుల గదిలో ఉంచి 'సెడెటివ్' చెప్పి వచ్చాను."

"థాంక్స్!"

"అంచేత ఈ ఆస్పత్రిలో పదేళ్ల నుండీ ఉన్నమనిషి అయినా ఆమె అభిప్రాయాలకూ విధి నిర్వహణకూ సంఘర్షణ ఏర్పడుతున్నది గనుక, మీరు రాత్రి యిచ్చిన 'కంప్లయింట్' విచారించి మేట్రన్‌ను 'రివర్ట్'....చేశాను.

"ఆఁ !"

"అవును డాక్టర్ ! సిస్టర్ నిర్మలను 'ప్రమోషన్' కు సిఫార్సు చేశాను .... ఇక పోతే మీ పేషెంట్లమీద రిపోర్టులన్నీ చూశాను. బాగున్నాయి. ఆవిధంగా ఒక క్రమమయిన పద్ధతిలో రికారు లను ఉంచడం నాకు ఎంతో నచ్చింది ..."

ప్రక్కనున్న సరస్వతి వైపు ఒక్క క్షణం చూచి ఎదుట కూచుని ఇంకా ఏదో చెప్పుకుపోతున్న సూపరింటెండెంటు వైపు చూడ పోగాడు హరి.

"డాక్టర్ సరస్వతి ! మీ రిపోర్టులు కూడా చూశాను ... నేను వ్యాఖ్యానించవలసిన దేమీ లేదు. మీ "ఒకేషనల్ థిరఫీ' వార్డులో సిస్టర్ హేమలత చేస్తున్న 'రిహేబిలిటేషన్' పని ఎంతో ఆదర్శవంతంగా వుంది. వ్యక్తావ్యక్తాల సరిహద్దులు చెరిగిపోగా, జంతువుల కన్న హీనంగా మారిపోయిన ప్రకృతుల మీదకు మానవత్వపు వెలుతురు ప్రసరింపజేయడం మన—కష్టసాధ్యమైన విధి. అందులో—ఆవిధంగా పునరుజ్జీవింపబోతూన్నవారికి కొంత స్వేచ్ఛ నిచ్చి వారిచేత నిర్మాణాత్మకమయిన పనులు చేయించడం, అందరూ చేయగలిగిన పని కాదు. నాల్గు నెలల క్రిందట నేనిక్కడ ఛార్జి తీసుకున్నప్పుడు, మతి తప్పినవారి ఆసుపత్రిలో—మగ డాక్టర్ల మధ్య—ఒక ఆడ డాక్టరా—అని సందేహించాను. మిమ్మల్ని తొలగించా లనుకున్నాను. కాని మీ పని చూడాలని వూరుకున్నాను. నా అభిప్రాయాన్ని పూర్తిగా మార్చుకున్నాను—" డాక్టర్ మధుమూర్తి మొహంలోని నిర్వికారత కొంచెం తగ్గి నవ్వు లాటిది రాబోయింది. సరస్వతి కొంచెం తొట్రుపడింది.

"డాక్టర్ హరీ ! ఆ చెంగల్పట్టు కేసులో మీరు ఆపరేషన్ సూచించారట—"

"అవును .... అతడి మెదడులో 'ఆప్సెస్' ఉందని నా నమ్మకం ... కాబట్టి వీలయితే ఇవాళో రేపో ఆపరేట్ చేయాలని నా అభిమతం డాక్టర్ !"

" 'ఆప్సెస్'—మీద నాకంత నమ్మకంలేదు .... అయినా అతడు మీ పేషెంటు కదా ! .... అతడి కేసు హిస్టరీ చూస్తే మాత్రం గుండె చాలా బలహీన మనిపిస్తుంది. మీరేమంటారు సరస్వతి ?"

సరస్వతి గొంతులో పచ్చి వెలక్కాయ కూచుంది.

"ఆపరేషన్ అవసరమని డాక్టర్ హరి అభిప్రాయపడితే అందుకు తగిన ఆధారా లుండి తీరుతాయి. ఎటూ పోయే ప్రాణ మయితే, మనం చేయగల్గిన ఆఖరి సాయం ఆపరేషనే కదండీ ?"

"వెరీగుడ్ ! అయితే డాక్టర్ హరీ ! ... నేను క్రొత్త మేట్రన్‌తో చెప్పి 'థియేటర్' సిద్ధం చేయిస్తాను. ఎప్పుడు చేస్తానంటారు ?"

"సాయంకాలం ఆరింటికి !"

"ఆ టైముకి నేనూ ఖాళీగా వుంటాను. మీరు 'ఆపరేట్' చెయ్యండి. నేను 'ఎనిస్తీషియా' చూసుకుంటాను ...."

"థ్యాంక్స్ ... ఇహ మేము—"

"వెళ్ళవచ్చు."

—సూపరింటెండెంటుగారి గది తలుపులు మూసుకున్నాయి. సరస్వతీ, హరీ 'కారిడార్' వెంబడి నడుస్తున్నారు.

"చిన్న పాపాయిలా 'మేము మేము' అని అలా దూసుకొస్తావేం హరీ ?"

"మరి పొద్దున్నే లేవగానే ఈ ఆముదం మొహంతో ఏవిటి గొడవ—అయినా సరస్వతీ నా రిపోర్టులన్నీ నాకు తెలియకుండా నిన్నెవడు సిద్ధం చెయ్యమన్నాడూ ?"

"ఉన్న పెద్ద డాక్టర్లం ముగ్గురం—మనలో అనైకమత్యం ఎందుకూ ?"

"—అందుకని ఐక్యరాజ్యసమితి పెట్టావు కాబోలు ! నిన్న గాక మొన్న వచ్చిన ఏబ్రాసికి స్పెషల్ రిపోర్టులు మనం తయారు చేయడం ఏమిటీ—నిన్ను తీసేద్దా మనుకున్నాట్ట ... అమ్మ వెధవా !"

"మరీ అంత దూకుడు మాటల్లు కూడదు హరీ !"

"పైపెచ్చు మన వార్డులతో తిరగడమూ, మన పేషెంట్లకు తాను మందు లివ్వడమూ—హన్నా !"

"ఆయన సూపరింటెండెంటని గుర్తుంది కదూ ?"

"ఆ ... ఆ ... "




ఈ న్యాయవాది

మూలవ్యాధితో

బాధపడి

విచారపడుచుండెను.

హెడెంజా

ఆయనకు

పూర్తినివారణ

నొసగెను




ఈ గుర్తుగలదే సరియైనది

హెడెంజా మూలశంకకు,
నెత్తురు పడుటకు, చర్మపు పగుళ్లకు
వెంటనే చిరస్థైన నివారణ కలిగించును.
నొప్పి దురదలను పోగొట్టి మలమును
సుఖముగా జారునట్లు చేయును.

హెడెంజాలో తిమ్మిరెక్కునట్లు చేయగల మందు లేవీ లేవు. మరియు వస్త్రములను ఖరాబుచేయదు.

Z-642 TG



రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.75 మీటర్లు.
మీద సా|| 6-30నుండి 6-45 గంటల వరకు వినండి







# పరిష్కారం

"అయినా మే(టన్‌మీద నీ కంప్లయింట్ ఏమిటి హరీ ?"

"పోనీలెద్దూ ఆటకి ! .... ఆసుపత్రి సగం బాగుపడింది. నాలుగు నెలల పాలనలో ఈయన గారు చేసిన మొట్టమొదటి మంచి పని !"

"హరీ ! శారద ఆరోగ్యం ఎలావుంది ?"

"ఏ—వన్‌గా ఉంది. నువ్వు పంపిన పళ్లన్నీ ఆరగించి నువ్వు—చాల విపరీతమయిన మంచి మనిషివని సర్టిఫికేట్ ఇచ్చింది."

సరస్వతి నవ్వింది.

"నువ్వు తన్ను చూడ్డంలేదని ఫిర్యాదు పంపింది .... "

"ఏదీ—మా బాబ్జీ వచ్చాడూ ... వాడితో కబుర్లు సరిపోతూంది."

"ఓ ... అయితే మన మందరం కలిసి ఎక్కడి కయినా 'పిక్‌నిక్' వేసుకోకూడదూ—"

"ఆలోచిద్దాం .... వస్తా మరి .... " అని తన వార్డులోకి అడుగు పెట్టింది సరస్వతి—.

"సాయంత్రం 'థియేటర్' కి రావడం మర వకు—బాస్ గారి 'ఎనిస్తీషియా' చూద్దువు గాని—" సాగిపోయాడు హరి.

* * *

శిల్పి ఉలి తాళంగా శిలలు పల్లవి పాడిన కాలం. జరిగిపోయిన చరిత్రలో కరిగిపోని కలలుగా మొలి చిన రాతి జీవాలు. సిద్ధహస్తుల చేతి నాట్యానికి అడుగులు వేసిన ఆనందమూర్తుల అమర నిలయం—పల్లవరాజుల మామల్లపురం.

"శారద—నేనూ, కుముదినీ బాబ్జి లైట్ హవుస్ కెళ్లాలని తీర్మానించాం. రావూ ?—నువ్వు కూడా సరస్వతీ !"

"నువ్వెళ్ళు బాబూ ! పొద్దున తిరిగిన తిరు గుళ్లకు కాళ్లు పడిపోతున్నాయి. నేనూ శారదా కబుర్లు చెప్పుకుంటాం—"

"ఏవండీ, మీరూ వుండండీ—మాట్లాడు కుందాం—" అంది శారద.

"ఇవ్వాళ రాత్రి వెన్నెలభోజనం, తర్వాత ప్రోగ్రాం — చర్చ — ఉందిగా — ! — 'మూడో ప్రపంచ యుద్ధం త్వరగా రావడానికి మనం ఎలా తోడ్పడగలము ?'—అన్నది చర్చనీయాంశం ... ఇప్పుడు గనుక నే నిక్కడ ఆగిపోతే ఆ పొలి మేరను కుముదినీ బాబ్జి అనే కుర్రకారు లిద్దరు 'రాయిలో రాయియై, రప్పలో రప్పయై' నిల్చిపో గలరు ! కాబట్టి—హరిణీమణులారా ! ఈ హరి నామధాయు డిదే నిష్క్రమించుచున్నవాడు. ... మీ తనివితీర పురుషలోకం మీద విరుచుకు పడండి—"

"హాయిగా సినిమాల్లో చేరివుంటే ఈపాటికి నాలుగు డబ్బులయినా చేరేవి—" అన్న శారద నెత్తిమీద అర్థంటుగా ఒక మొట్టికాయ పారేసి పరుగెత్తాడు హరి—

"చూశావా ఈ అన్యాయం !" అని సరస్వతితో

ఫిర్యాదు చేసుకుంది శారద. అర క్షణం అక్కడ లేకుండా ఉండి, మళ్ళీ వచ్చింది సరస్వతి మనస్సు—

—"హల్లో, కుముద్ ... ఎంతసేపట్నుంచి కావలా ?"

"పది నిమిషాలకు ముందే వచ్చాను."

"బాబ్జీ ఏడీ—?"

"మా అన్నయ్యతో చదరంగం ఆడుతూ కూచున్నాడు—ఆ రథాల మధ్య—"

"వ్హాట్ ! ది గ్రేట్ డాక్టర్ మధుమూర్తి యొక్క చదరంగిస్ట్ కూడానా !! మనిషిలో ఎన్ని చీకటి కోణాలూ ! ఓయీ మానవుడా, నీవనగా నెంత ? నీ నాలెడ్జి యన నెంత—యూ పూర్ ఫిష్—"

చల్లటి గాలిలో సన్నటి తీగలా వణికింది కుముదిని. తెల్లటి ముత్యాల వరుస వెనుక ఎన్నో లోకాలు పలికినట్లనిపించింది. హఠాత్తుగా తన హాస్యం ఆపాడు డాక్టర్ హరి—

"అలా చూస్తారేం—"

"మరేం లేదూ, మనం లైట్‌హవుసుకు రేపు అందరితోబాటు వెళ్ళకూడదా—అని ?"

"మీరేం మనుష్యులండీ ! తీసుకెళ్తాను, విప రిస్తాను, పొడిచేస్తాను అని పొద్దుటినుండి వూరించారు—మా అన్నయ్య వద్దు వద్దంటుంటే కాదు కూడదని నాల్గింటికెల్లా బయల్దేరి ఇక్కడి కొచ్చి కూర్చుంటే—వాయిదా వేస్తారేం ?"

"మీ అన్నయ్య వద్దన్నాడా—?"

"ఆ ... అది మామూలే లెండి ... వెళ్దామా ?"

హరి తన చేతిని విడిపించుకున్నాడు.

"ఏమిటి ఋష్యశృంగులవారూ ! అయితే—అయితే నన్ను వెనక్కు వెళ్ళిపొమ్మంటారా—హాం ! మా అన్నయ్య ఎదుటనుండి, ఇంటో నుండి బయటికి రావడమే గగనం ... అలా టప్పుడు కాస్త సరదాగా వుంటారుకదా, మీతో ఒక గంట గడుపుదా మనుకుంటే అది కూడా వీలుకాదన్నమాట .... "

"సారీ కుముద్ ! పోదాం పద .... "

బాట ప్రక్కల మానవుడి ఆశల్లా సరుగు చెట్లు పొడుగ్గా ఉన్నాయి. వాటి ఆకుల సందుల మధ్యనుండి గాలి చప్పుడుతో వస్తూంది.

"డాక్టర్ ! మీ ఆవిడ పాడతారట కదూ—"

"ఓ మోస్తరు ... "

"మీరో ?"

"మా ఆవిడ నడగవలసిన ప్రశ్న ....."

"హిందీపాట లంటే నేను చెవి కోసుకుంటాను.."

"కాని కుడుముల్లా రెండు చెవులూ వున్న ట్టున్నాయే ... "

"అబ్బ—ఏం హాస్యమండీ—" కుముదిని స్వరమూ, చూపులూ కలిసి శారదాపతిని సగం తిన్నాయి.

"ఆ ... అదిగో ద్వారక, ఇవిగో మెట్లు, కుము దినీ, త్వరపడుమీ !"

"మీరలా పరుగెడితే నా చేతకాదు బాబూ ..."

"అధునాతన యువతి అబల కాదుగా—"

"నేను మీ సరస్వతిని కానుగా—"

పై మెట్టునుండి తిరిగి చూశాడు హరి. "కుముదినీ—!"

"క్షమించండి డాక్టర్—"

మాట్లాడకుండా రెండు మెట్లు పైకి వెళ్ళాడు హరి.

"అమ్మా !" ఒక్క దూకులో మూడు మెట్లు క్రిందకు వచ్చాడు హరి. "కుముదినీ ! ఎలా పడ్డావ్ — దెబ్బ తగిలిందా — ఏదీ ..."

"చీర కొస చెప్పుకింది కొచ్చిందండీ ...."

"ఏదీ—ఆ పాదం చూపెట్టు — అమ్మయ్య ! 'ఫ్రాక్చర్' కాలేదు. చాల చిన్నగా గీరుకుపోయింది. ఫర్వాలేదు ... నడవ గలవా — ఏదీ—?"

(ఇంకా ఉంది)



# పరిపూర్ణ

(గతసంచిక తరువాయి)

అతడి చేయి ఊతగా నిల్చుంది.

పై మెట్టు మీద ఉంది ఆమె.

ఒక్క మెట్టు క్రింద అతడున్నాడు.

ఆమె ఒక మెట్టు క్రిందకు దిగింది.

మానసికంగా చాలా మెట్లు జారాడు హరి.

గడియారం అరఘంట ఆగిపోయింది.

—సరుగుడు చెట్ల మధ్య దారిలో—

"కుముదినీ — మీరా ? ..... "

"బాబ్జీగారా — "

"ఏదోలా ఉన్నారేం ?"

"అబ్బే ! లైట్‌హావుసుకు వెళ్తుంటే కాలు జారిందండీ—"

"అరెరె ! చాల పెద్దగాయమయిందా—"

"లేదులెండి ... ప్రక్కనే డాక్టరు హరి ఉన్నారు .. "

"అన్నట్టు—ఆయనేరీ—"

"ఆయన ఇదిగో నిమిషం ముందే ఆ తోవెంబడి సముద్రతీరానికి వెళ్లారు .... వస్తా మరి .... "

"కుముదినీ ! "

వెనక్కు తిరిగింది.

అతడి కళ్ళు చూసింది; నవ్వింది.

"నవ్వుతారేం—కుముదినీ ?"

"అబ్బే—ఏమీలేదులెండి ?"

"మీరు లైట్‌హావుస్‌కు వెళ్ళే ముందు నాతో చెబుతానన్నారు కాని చెప్పలేదేం ..."

"మరిచిపోయానండీ—"

"పొద్దున 'వెన్నముద్ద' వైపు వెళ్లినప్పుడూ అవాటే అన్నారు—"

"నా కాలు నొప్పెడుతూంది."

"పదండి వెళ్దాం . "

"నేను వెళ్తాను లెండి " వెళ్ళింది.

చెంప ఫెళ్ళుమన్నట్టయింది బాబ్జీకి. అలాగే నిల్చుండి పోయాడు. కాని మనసుమీద హృదయండే పై చేయి అయింది. ఆమెను చెరిపేసుకోలేక పోయాడు.

త్వరత్వరగా నడిచి సత్రం చేరుకుంది కుముదిని డాక్టర్ మధు, సరస్వతి, శారద మాట్లాడు కుంటున్నారు.

"ఎక్కడికి వెళ్ళావే—" అని అడిగాడు మధు మూర్తి అతడి కంఠం విని శారద సరస్వతి మొహం చూసింది.

" లైట్ హవుస్ దగ్గరి కన్నయ్యా !"

"ఒంటరిగానా ?"

"డాక్టర్ హరి వచ్చారు "

"మా బాబ్జీ రాలేదూ ?" — సరస్వతి అడిగింది.

"ఆయన్నిదిగో అయిదు నిమిషాల క్రిందే సరుగుడుచెట్ల దగ్గిర విడిచి వచ్చాను."

శారద మొహంమీద మబ్బు రాబోయింది. సరస్వతి ఆమె వీపుమీద తన చేతి మంచింది.

ఇది గమనిస్తూనే అడిగాడు మధు. "నాతో చెప్పలేదేం నువ్వెళ్తున్నట్టు—"

"నువ్వు ఏదో చదువుకుంటున్నా వన్నయ్యా!"

"రేపు అందరం కలిసి వెళ్దా మనుకుంటున్నాం కదా ఆ లైట్‌హవుస్‌కు? ఏదో ఇవాళే చూసెయ్యక పోతే కొంపేం మునిగిపోయింది—"

"ఊసుపోలే దన్నయ్యా—"

"మధుమూర్తిగారూ ! మన వెన్నెల భోజనం డాబామీద కానిద్దామా, లేక చెరువు ఒడ్డున చేద్దామా—" అని అడిగింది సరస్వతి.

"నా కేదయినా ఒకటే సరస్వతిగారూ !"

"నీ అభిప్రాయం శారదా ?"

"ఆయన్ని రానియ్యి !"

"పతియే ప్రత్యక్ష దైవము—" అంటున్న సరస్వతి నోరు మూసేసింది శారద డాక్టర్ సర స్వతిని ఆడది సరస్వతిగా మధు మొదటిసారి చూశాడు. కుముదిని దృష్టి గుమ్మంమీద ఉంది—

*　　*　　*

రాత్రి ఎనిమిది గంటల వేళ. భోజనాలు పెట్టేసి వంటవాడు వెళ్ళిపోయాడు.

తడిచేతిని తువ్వాలుతో తుడుచుకుంటూ "కుము దినీ !" అని పిలిచాడుమధు. పెరుగన్నం తింటున్న కుముదిని తలెత్తింది.

"భోజనం అయిం తర్వాత ముందు గదిలోకి రా ! ... కాస్త మాట్లాడాలి."

"మహాబలిపురం రోజునుండీ ఎంతో జాగ్ర త్తగా ఉంటున్నానే—" అనుకుంది. చేయి కడు క్కుని పిల్లిలా వెళ్లింది.

గదిలో —

అన్నయ్య మొహంమీద టేబుల్ లాంప్ వెలు తురు పడుతూంది. అన్నయ్య ఎంత బావుంటాడనీ —అయితే ఎపుడూ తీవ్రంగా ఉంటా డెందుకో— ఆయన .... పోల్చుకోసాగింది చెల్లెలు.

"ఇలారా కూర్చో !"

కూర్చుంది కుముదిని. ఒక కవర్ పడేశాడు మధు

"ఏమి టన్నయ్యా ?" ఆమె గొంతు సన్న గిల్లింది.

"తీసి చూడు. చూసి చెప్పు."

ఇనుప చేతులతో పర్వతాలను బయటకు తీసింది కుముదిని. మూడు ఫోటోలున్నాయి. మూడింటిలోనూ తనుంది. తన ప్రక్కన ఒకదాన్లో రమణమూర్తి ఉన్నాడు. మిగత రెంటిలో వెంక టేశం ఉన్నాడు.

"ఏమిటి దీని అర్థం ?"

"ఏమీలేదన్నయ్యా ! వీళ్లు మా కాలేజిలో నాకు సీనియర్లు .... నేనంటే పడి చచ్చేవాళ్లు."

"కు—ము—ది—నీ !"

గర్జనకు వణికింది.

"ఇంకా అబద్ధాలు చెప్పకు కుముదినీ ! అమ్మా నాన్నా చనిపోయిన రోజున నీ వొక్కదానివి మిగి లావు. నిన్ను పెంచి ఒక మనిషి చేసి, నీవు ఒక ఇంటికి ఇల్లాలయి వెలిగితే అమ్మా, నాన్నా సంతో షిస్తారని ఆశించి, అక్కడ హాస్టల్లో వుంచి నిన్ను చదివించితే ఆఖరికి నువ్వు ఇలా బాధ్యత మరచి అసభ్యంగా....."

"అన్నయ్ ..... "

"కుముదినీ ! నువ్వింకేమీ చెప్పనక్కరలేదు ... ఇదుగో ఈ ఉత్తరం చూడు. అయిదు వందల రూపాయలు పంపితే ఈ ఫోటోల నెగిటివ్‌లు పంపిస్తాడట—లేకపోతే నీ పేరు వీధి కెక్కుతుం దట .... నీచులు ! నీచులు ! .... ఇంత కష్టపడి అధిగమించిన ఎత్తు నొదిలి ఒక్కసారిగా క్రిందకు దూకవలసిందేనా నేను ? .... నా జీవితం బాగు పడితే అందులో అర్థాలు చూసి ఆనందిద్దా మను కుంటే నువ్విలా నీ జీవితాన్ని పాడుచేసుకొని, నాకూ, నా .... "

"అన్నయ్యా ! నన్ను క్షమించన్నయ్యా .... అవన్నీ పాతరోజు లనుకో అన్నయ్యా ... ఇకముం దెప్పుడూ అలా ఉండ నన్నయ్యా .... "

కన్నీటి ముత్యాలు అద్దాల చెంపలమీద దొర్లి పోతున్నాయి ఆమెను వెక్కిళ్ళు కదిలిస్తున్నాయి—

"చెల్లాయ్—నాకుమాత్రం—" ఫోన్ మోగింది.

"డాక్టర్ మధు మాట్లాడుతున్నాను ... ఎస్ .... ఎస్ ... అలాగే .... నేను సిద్ధమే .... థియే టర్ సిద్ధం చెయ్యమని నిర్మలతో చెప్పండి. ఇంకో అయిదు నిమిషాల్లో అక్కడ ఉంటాను.."

అంత ఏడుపులోనూ అన్నయ్య గొంతులోని ఉత్సాహాన్ని పసిగట్టింది కుముదిని.

ఫోన్ కవతలి కొసను సరస్వతి కూడా—మధు సంస్థితకు కేవలం అతడు డాక్ట రవడం మాత్రమే కారణమని అనుకోలేక పోయింది; ఆనందించలేక పోయింది

—ఆ రాత్రే — అప్పుడే —

శ్రీ నిలయంలో—

"అయితే రేపు సాయంకాలం నిశ్చ యమే కదూ ?"

"మవుంటురోడ్డు కదూ.. .వూ...

వాకాటి పాండురంగరావ్



త్వరితంగా నివారించ బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌తో త్వరితంగా నివారణ యగును. పెప్స్‌ను చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే చర్యను జరుపునట్టి.. అందరికమనకర ఆవిరులను ఆస్వాదించండి.



పెప్స్
గొంతు మరియు
గుండె బిళ్లలు
మందుల వ్యాపారు
లందరి వద్దనూ
దొరకును
సి ఇ ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-56-TEL
పోల్ ఏజంట్లు. దాదా & కం ఎం,
616, సైనప్ప నాయకన్ వీధి, మద్రాసు-1



సినిమా నటులు
ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.M.W.) PHAGWARA (N. I



RATNAM'S N-OIL
అంగనరములు బలహానతి చెంద. చిన్న ... 50 సం॥ ... 1 సీసా రూ 10 ... 1 4-0 ... రూ. 25-0 0 ...
... (Estd 1904
... హైదరాబాద్ -24 (ఆంధ్రప్రదేశ్)


# పరిపూర్ణ

అలాగే ...ఆ ..... !"

"ఏమండీ . . ఉలిక్కిపడ్డారు ?"

"ఏంలేదు శారదా—కారు బయలుదేరినట్లయితే—?"

మీది బెడ్‌షీటును తొలగించి ప్రక్క కొత్తిగిల్లి లేచి కిటికీగుండా దూరంగా చూసింది శారద.

"మీ సూపరింటెండెంటుగారు వెళ్తున్నట్టుందండి !"

"ఆ . " అని ఒక్క దూకుతో లేచి ఫోన్ దగ్గరికి వెళ్ళాడు రెండు నంబర్లు ప్రయత్నించాడు నంబర్లు మాత్రం పలికాయి

"శారదా ! నేను ఆస్పత్రి కెళ్లాలి. సరస్వతి ఇంట్లో లేదు. తన వార్డులో లేదు. అంటే ఏదో అర్జంటు ఆపరేషన్నమాట నేనూ అక్కడ ఉండితీరాలి" బట్టలు మార్చుకుంటున్నాడు హరి.

"మిమ్మల్ని పిలవలేదు కదండీ—"

"మనల్ని విడదీయకూడదని సరస్వతి నన్ను పిలిచివుండదు శారదా !"

"ఎంత దాక్షిణ్యం !"

చటుక్కున తిరిగి చూశాడు హరి

"అబ్బే — అది కాదండీ — డాక్టరు మధు వెళ్ళారు కదూ, మీరు కూడా—"

"వెళ్ళాలి శారదా వెళ్లాలి ! అయినా నువ్వే మిటో ఇటీవల—"

"వెళ్ళిరండి బాబూ— వెళ్ళిరండి"

"అభిమన్యుడితో మాట్లాడుతూవుండూ ! ... ఇపుడే గంటలో వస్తా . . " అని వంగి శారద నెత్తిన ముద్దాని పరుగెత్తి పోయాడు హరి

"ఛీ ఎంత నీచం—ఇక పోకూడదు అయినా యివాళే ఆఖరిసారి .... స్పష్టంగా చెప్పేస్తాను. ఇంక మనం కలవడానికి వీల్లేదు .. మనం ఒకరినొకరు చూడకుండా ఉండడం అందరికీ శ్రేష్టం . . అని చెప్పేయాలి . . చెప్పేస్తాను ."

కారుకూ ఆలోచనలకూ బ్రేకు వేశాడు హరి.

"అప్పుడే వెనక్కు వచ్చేశావా అన్నయ్యా ... ఓహ్ .. మీరా !?"

"అవును కుముదినీ !"—

—ఆస్పత్రిలో.

"అమ్మయ్య ! ఆపరేషన్ సక్సెస్‌ఫుల్— ఏమంటారు సరస్వతీ ? ఏ పనయినా ఇంకొకరితో కలిసి చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది . ." డాక్టర్ మధుమూర్తి చేతులమీదికి కుళాయి నుండి నీళ్ళు పడుతున్నాయి

సరస్వతి లాంఛనంగా నవ్వింది

"ఈ ఆపరేషనే నే నొక్కడినే చేసివుంటే, ఎంత బాగా చేసినా ఇంత తృప్తి ఉండేది కాదు— అది 'అహం' అనుకుంటాను మీరెలా ఫీలవుతారో మరి ?"

సరస్వతి మాట్లాడకుండా ఉండలేకపోయిందీసారి. "మనస్సులో కూడా ఒంటరిగా వుండవలసి రావడం శాతం వంటిది—"

ఒక్క నిమిషం వూరుకున్నాడు మధుమూర్తి. చేతులు తుడుచుకున్నాడు తువ్వాలునూ దానితోబాటు కొన్ని ఆశలనూ విసిరేసి వెళ్లి పోబోయాడు.

"సెలైన్‌వాటర్ అదీ చూడండి నేను పొద్దున్నే మళ్లీ వస్తా ."

"అలాగే థాంక్యూ !" అంది సరస్వతి తన గదిలోకి వెళ్ళబోతూ.

"మీరు నన్ను సాయానికి పిలిచినందుకు—"

"పన్నెండవుతూంది డాక్టర్ . మీ చెల్లెలు ఒంటరిగా ఉంటుంది."

"వో . అవును . వస్తా—గుడ్‌నైట్ "

మధుమూర్తి అడుగుల శబ్దం తగ్గుతుండగానే ఫోన్ మోగింది.

"సరస్వతి మాట్లాడుతున్నాను."

"డాక్టర్ హరి స్పీకింగ్—"

"ఓహో .. ఎక్కడినుండీ ?"

"—ఇంటినుండే కానీ—కేసేమిటి ?"

"అదే .... ఆ కుర్రాడికి చిన్న 'ఇన్‌సిషన్' చేశాము—"

"చేశా—మ్ము—హుం ! చిన్నది—ఉత్త ఇన్‌సిషన్ కదూ—అందుకనే కాబోలు సూపరింటెండెంటుగారు రావలసి వచ్చింది."

"వో .. అదా . . నిన్ను 'డిస్టర్బ్' చెయ్యడం ఎందుకని ... అయినా . .. నీ కెలా . .. "

"ఆ .... తెలుస్తుంది ... తెలుస్తుంది . . " గభుక్కున ఫోన్ పెట్టేసి ప్రక్కకు తిరిగాడు హరి. కుముదిని నిల్చుని వుంది

"అలాగే కుముదినీ ! మనం రేపు పక్షితీర్థం వెళ్ళడంతో ఆఖరు ! ఇకముందు మనం కలుసుకోరాదు నిజంగానే ! .. నేను వెళ్లిపోవాలి .. అక్కడ 'ఆపరేషన్ అయిపోయింది. వస్తా—"

—శ్రీ నిలయంలో—

"ఇంకా నిద్రపోలేదా శారదా ?"

"సరస్వతి నిద్రపోయిందా" అల్లుతున్న స్వెట్టర్‌ని ప్రక్క కుంచింది శారద ..

—మరుసటిరోజు మధ్యాహ్నం —

"మవుంటురోడ్‌వేపు వెడదామండీ—"

"ఏం " అన్నాడు హరి

"నిన్న చెప్పానుగా—కొంచెం తువ్వాళ్లూ అవీ తెచ్చుకోవాలి .. ఆలాగే ఏదయినా సినిమాకు వెళ్దామనీ ... "

"సాయంకాలం పల్లావరం హాస్పిటల్‌లో క్లినికల్ మీటింగ్ ఒకటుంది. పేపరు చదవాలి శారదా—"

"ఓహో" శారద ముఖంలోని ఉత్సాహం ఆరిపోయింది.

హరికి చురుక్కు మనిపించింది. కాని ఏటి ఆవలి ఒడ్డు ఆకర్షణ ఎక్కువయింది. సాయకాలం—హరి కారు తీసుకుని వెళ్ళిపోయాడు ...

..... నెమ్మదిగా అడుగు తీసి అడుగు పెడుతూంది శారద.

రెండు మైళ్ళు నడిచింది. గుట్ట అడుగు భాగం చేరింది అక్కడినుండి చూస్తే అంతా ఆకుపచ్చగా వుంది ఆ రంగు మీదుగా తమ క్వార్టర్స్ తాలూకు పొగగొట్టాలు కన్పడు

తున్నాయి. వాటి కవతల ఎర్రటి మంగుళూరు పెంకుల కప్పుతో ఆసుపత్రి పిచ్చిటోపీకింది జోకర్‌లా ఉంది. ఆయాసంతో చతికిలబడింది. ఏవేవో పిచ్చి మొక్కలు గాలికి వూగుతున్నాయి. ఏవేవో పిచ్చి ఆలోచనలు రేగుతున్నాయి. ఎన్ని రంగుల పూవులో — ఎంతమంచి మనుషులో — అబ్బ ! దాహం వేస్తూంది. లేవాలి. నీళ్ళెక్కడ ఉన్నాయో. లేవబోయి వెనక్కు చేతు లానించి కూచుండిపోయింది. కాస్త మెత్తగా ఉన్న వైపు వాలింది. వంగిన మొక్క ఒకటి ఆమెను స్పృశించింది. ఉలిక్కిపడింది. ఎంత భ్రమ. నీడను చూసి అనుమానం ! ఆ మొక్క చివరను చిన్న పువ్వు—పసుపుగా ఉంది. దానికోసం జుమ్మంటూ ఏదో రెక్కలపురుగొచ్చింది. చేత్తో విసిరింది శారద. పువ్వు క్రిందకు రాలిపోయింది.... మొక్కలు— పువ్వు — దాహం పురుగు — వాసన—ఆమె ఒత్తిగిల్లి పడుకుంది ...

"ఏమండీ ! ఏమండీ ! శారదగారూ !"

అతడు కొంతదూరం పరుగెత్తుకెళ్లి ఒక చిన్న గుంటలోని నీళ్లల్లో రుమాలు తడిపి తెచ్చాడు. ఆమెను వెల్లకిల పడుకోబెట్టి మొహం తుడిచాడు. మళ్లీ రుమాలు తడిపి తెచ్చి ఆమెను లేపి తన ఎడమచేతి మీదుగా ఆన్చి కూర్చోబెట్టి నీటితో ఆమె నోటిని తడిపాడు .....

"ఏమండీ .... ఇంతదూరం ఒంటరిగా ఎందుకొచ్చారూ .... "

కంటిరెప్ప లల్లలాడాయి. వెలుగు — చీకటి — చీకటి — చీకటి — ఆఖరికి వెలుగు ....

"ఓ .... మధుమూర్తిగారా ... క్షమించండి" అని జరిగి కూర్చుంది శారద. "ఏమీలేదండీ .... వూరికే — వూసుపోకపోతే యిలా వచ్చాను. ఇంత దూరం నడవడం అలవాటు లేదుకదూ—" అని ఆమె బలహీనంగా నవ్విన నవ్వూ, అస్తమిస్తున్న సూర్యుడి ఆఖరి కిరణమూ కలిసిపొయ్యాయి.

"నేను ఆసుపత్రినుండి బయలుదేరి యిలా అటువైపు వచ్చి, ఈ గుట్టెక్కి పైనుండి ఏవో కొన్ని ఫోటోలు తీశాను. ఎందుకో అక్కడి నుంచి ఇటువైపుకు చూస్తే ఏదో కదిలినట్లనిపించింది. ఇలా వచ్చి చూస్తే—మీ—రు !"

శారద లేచింది. బరువుగా ఒక్కడుగు వేసింది.

"ఎక్కడికి—ఇంటికేనా ... దయచేసి నాతో బాటు రండి. అటుప్రక్క నా కారుంది."

"ఫరవాలేదులేండి — నడిచేగా వచ్చాను ...."

"వద్దు శారదగారూ ! మీరు మళ్లీ నడవడం — అందులోనూ ఈవేళప్పుడు — నడవడం మంచిది కాదు. నామాట వినండి. దయచేసి రండి. మిమ్మల్ని ఇంటిదగ్గర విడిచి వెడతాను."

—మధుమూర్తి కారు ఆస్పత్రిని సమీపించింది.

"ఇక్కడ ఆపేయండి !"

"ఏం ?"

"నేను ఈ మాత్రం నడవలేనుటండీ—"

"సరే ... ఈ నెలరోజులూ మీరు కాస్త జాగ్రత్తగా వుండాలండీ ...."

"థ్యాంక్స్ ! నాకు అందరూ డాక్టర్లే—" అని నీరసంగా నవ్వింది. ఇంటికి నడిచివెళ్ళింది శారద.

సక్షితీర్థం పిక్‌నిక్‌నుండి వెనక్కు వచ్చేశాడు హరి.








SEENU & CO., 28, THANDAVARAYA GRAMANI STREET, MADRAS 21 GRAMS. "ORCAS" (ESTD.1946) PHONE. 55357
(ADVT. PERMITTED UNDER G O MS. NO. 1121 HEALTH)



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యాను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పర దేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతి చేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# శివాంజనేయప్రశ్న

మీరు కోరిన 5 ప్రశ్నలకు నంబరు వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.




## హోమ్ సినీప్రొజక్టర్ రు15/లకే



ఆద్భుతమైన గృహవినోద సాధనము కల్పన, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజక్టరుతో మీ యింటియందే చూడండి. ఇది టార్చితో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటితో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవముగా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యానుకలుగును అనేకులు ఆకర్షింపబడుదురు. ధర రు 15/- 40 అ॥ ఫిలిం 4'×3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టె ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్స్ స్పెషల్ ప్రొజక్టర్ ధర రు 25/ 60 అ॥ ఫిలిం & 4'×3' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టే ఉచితం. పోస్టేజి రు 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA CORP. (Regd)
2194 Kalyanpura, Turkman Gate (12)
DELHI-6


# పరిపూర్ణ

"అమ్మగారు మవుంట్‌రోడ్ వెళ్ళొచ్చిన ట్లున్నారే—"

భయపడింది శారద—హరిని, చూసి కాదు, విని.

* * *

కాళ్ళదగ్గర రాణి గుర్రుపెడుతూ పడుకుంది బాబ్జీ మేడమీద పడుకున్నాడు. తొమ్మిదిన్నరే అయింది

"శారదను చూచి చాల రోజులయింది ఎలా వుందో — ఫోన్ చేస్తే—"

సరస్వతి లేచింది. ఫోన్ చేసింది సమాధానం లేదు.

"అప్పుడే నిద్దరా .... శారద అంత త్వరగా నిద్ర పోదే . పైపెచ్చు హరి వూళ్ళో లేడు కూడా . . తను ఒంటరిగా ఉంది .... ఒకసారి వెళ్ళి చూసి వస్తేనో—"

లేచి చన్నీళ్లతో మొహం కడుక్కుని చెప్పులు తొడుక్కొని టార్చి తీసుకుని బయలుదేరింది సరస్వతి

త్వరత్వరగా పరుగెడుతున్న నల్లని మబ్బులు నక్షత్రాలను మూసేస్తూ, మూతల్ని తీసేస్తూ ఉన్నాయి.

వర్షం వస్తుందేమో .. . గొడుగు లేదు. గొడుగు లేకుండా వర్షంలో ఇరుక్కున్నప్పుడెల్లా ... ఆరోజు సాయంకాలం పేవ్‌మెంటు మీద తడుస్తూ నిల్చున్నప్పుడు ... ఛీ .. తనప్పుడే పెద్దదయిపోతున్నదా ? ఏమిటి ఈ బలహీనత ... ముందింత పని ఉండగా వెనకచూపేమిటి — శ్రీనిలయం సమీపించింది. ఆఁ ... మేడగదిలో దీపం వెల్గుతూ వుంది. క్రింద హాల్లో కూడా దీపం ఉంది ... హరి లేడుగా—పైన క్రింద కూడా దీపాలు వెల్గడం ఎందుకూ ?

సరస్వతి పరుగెత్తింది తలుపులు సరిగా గడియ వేయబడలేదు ఎంత అజాగ్రత్త ! తలుపులు నెమ్మదిగా తీసి అడుగుపెట్టింది. తివాసీమీద ఆమె చెప్పులు మవునంగా సద్దాయి. హాల్లో నిల్చుని ఒక్కసారి కలియజూచింది.

కుడివైపు మేడమెట్ల మీద శారద పడిపోయి ఉంది.

ఆమె చేతిలో ఏదో—వెండి గ్లాసులా ఉంది. ఒక్క దూకుతో ఆమె ప్రక్కకు చేరింది, సరస్వతి పరుగెత్తుకెళ్ళి రెండు దిండ్లను తెచ్చింది. మెట్లమీదే వాటి నమర్చి శారదను సరిగా పడుకోబెట్టింది గుండెను పరీక్షించి చూసింది. శారద మొహాన్ని యిటూ అటూ త్రిప్పింది. ఫోన్ దగ్గరకు వెళ్ళింది.

"డాక్టర్ మధుగారూ .. క్షమించండి .... నేను సరస్వతిని . . హరి ఇంటినుండి ... శారదకు 'హెమొరేజ్ ' అయింది .. అవును ... అవును . మీరు తక్షణం రావాలి ..... ఆపరేషన్‌కు సిద్ధమయి రండి ... ఇపుడే .... ఇక్కడే .... ప్రతి నిమిషము కూడా శారదకు ప్రదేశ్లాయుష్షు .... రండి . త్వరగా . "

నాలుగో నిమిషం . మధుమూర్తి వచ్చాడు. ఇద్దరూ కలిసి హాల్లో టేబుల్‌మీద వస్తువు లన్నిటినీ తీసి పారేసి శారదని అతి జాగ్రత్తగా దానిమీద పడుకోబెట్టారు. సరస్వతి స్టవ్ వెలిగించింది. పరికరా లన్నిటిని సిద్ధం చేసింది.

మొహానికి గాజ్ తగిలించుకుంటూ మధు అడిగాడు

"సరస్వతిగారూ ! శారదకు నేను ఆపరేషన్ చేస్తే డాక్టర్ హరి .. "

"శారద ప్రాణం ముఖ్యం డాక్టర్ !"

—మధు చేతిలోని కత్తి తళుక్కుమంది సరస్వతి దృష్టి ఆ మెరుపువైపు మళ్ళింది .

గంటన్నర తర్వాత

"హమ్మయ్య !" అని చెమటని తుడుచుకుంటూ కుర్చీవైపు వెళ్ళాడు మధు.

"ఏమిటో డాక్టర్ ! ఎందుకనో శారదని చూడా లన్పించింది, వచ్చాను లేకపోతే . "

"అంతే డాక్టర్ సరస్వతి ! అంగుళం మేరలో చావు—బ్రతుకవుతుంది .. ఆశ నిరాశవుతుంది. అదంతా చాలా తమాషా . అయినా అర్ధరాత్రి పూట నా వేదాంతం ఎందుకులెండి అయితే నేను వస్తా మరి . మీ రిక్కడ వుంటారుగా . పొద్దుటిలోగా డాక్టర్ హరి వచ్చేస్తా డను కుంటాను—"

"సాయంకాలమే వచ్చివుండాలి—"

"గుడ్‌నైట్ . అవసరం వస్తే పిలవండి "

బయట కారు చప్పుడయింది. హరి వచ్చాడు. సరస్వతినీ, మధునీ చూశాడు

సరస్వతి చెప్పింది

మూలగా — మంచంమీద వున్న శారద దగ్గరకు పరుగెత్తుకు వెళ్ళాడు— హరి. ఒక్క నిమిషం ఆమె మొహంవైపు చూశాడు. వెనక్కు తిరిగాడు హాలు మధ్య దీపం క్రింద సరస్వతి. తలుపు దగ్గర — వెళ్ళిపోబోతూ మధుమూర్తి ఉన్నాడు.

నెమ్మదిగా నడిచాడు హరి సరస్వతిని దాటి గుమ్మం దగ్గరకు వెళ్ళాడు. మధుమూర్తి రెండు చేతులనూ తన చేతుల్లోకి తీసుకున్నాడు.

"మీకు కృతజ్ఞుడిని "

ఒక్క క్షణం మధు ఏమీ పలకలేదు హరి రెండు చేతులనూ ఒత్తి "ఇది మన విధి !" అన్నాడు.

హరి సరస్వతి వైపు చూశాడు ఆమె కళ్ళల్లో వెలుగు ఆడుకుంటూంది.

మధు హరి వీపుని తట్టి—"వస్తాను డాక్టర్ హరీ ! చాల అదృష్టవంతులు మీరు—అయితే, సరస్వతీ ! మీరు ఇంటికి వెళ్ళేట్లయితే నా కారులో దిగవిడిచి వెళ్తాను—" అన్నాడు.

సరస్వతి హరివైపు చూస్తూ పలికింది. "థ్యాంక్స్ డాక్టర్ ! నేనీ రాత్రి ఇక్కడే ఉంటాను."

మధు వెళ్ళిపోయాడు—ఒంటరిగా.

"సరస్వతీ !" ఆశ్చర్యంతో తిరిగి చూసింది సరస్వతి హరి కండ్లల్లో నీరు నిండింది.

"నేనెంత నీచుడిని సరస్వతీ — నేనే సర్వస్వమని నమ్ముకున్న ఈ దేవత, నా ప్రాణం, నా బంగారం — నా శారదని నెలరోజులుగా ఎంత బాధపెట్టాను. సరస్వతీ నాకు పరిహారం లేదా— లేదా సరస్వతీ ... నాకు నా శారద దక్కితే చాలు. నా కింకెవరూ వద్దు — ఏమీ వద్దు శారద చాలు — నా శారద చాలు —."

రెండు చేతుల్లోనూ మొహం దాచుకొని ఏడ్చాడు డాక్టర్ హరి. సరస్వతి అతడి దగ్గరికి వెళ్ళి అతడి భుజంమీద చేయి నుంచింది.

"హరీ! ఛా — ఏమిటది . . కళ్ళు తుడుచుకో. నిన్ను నీ వంతగా నిందించుకోవడం అనవసరం హరీ .. ఇంత త్వరగా అడ్డదారిని వదిలి రాచబాట మీదకు రావడం సాధారణం కాదు తెలుసా? అదీ కాక ఇలాటి విషయాల్లో సగం తప్పు ఎప్పుడూ అవతలివాళ్ళది అన్న విషయం కూడా మరిచి పోకు."

హరి ఆమె మొహంవైపు చూశాడు. రుమాలుతో కన్నీటి చారలు తుడుచుకున్నాడు.

"—నా కెలా తెలిసిందని అడక్కు—ఆడది ఆడదాన్ని చాల త్వరగా అర్థం చేసుకోగలదు ... నాకు కుముదాన్ని తెలుసు . . శారదనూ తెలుసు"

"సరస్వతీ నువ్వు నిజంగా మనిషివేనా?" ఆమె రెండు చేతులూ పట్టుకుని పాపాయిలా అడిగాడు హరి.

"ఏమయ్యా హరీ—నువ్వేనా హాస్పిటల్ సూపరింటెండెంటవుతా నన్నదీ! లేచి వెళ్ళి మొహం అదీ కడుక్కుని రా ... అందాక నేను శారద ప్రక్కన ఉంటాను."

* * *

"అక్కయ్యా! ... నాన్న నాకు గుర్తు లేడు అమ్మ తెలుసు కాని ఆవిడ నాకు పూర్తి జ్ఞానం రాకముందే వెళ్లిపోయింది. నాకూ, గాయత్రికీ నువ్వే అన్నీ — నువ్వే అందరూ — కాని ఈ ఒక్క విషయంలో నేను నీ మాటకు పూర్తిగా సరే ననలేకపోతున్నాను. క్షమించక్కయ్యా!"

"బాబ్జీ—నేనేదో నీకు ఇప్పిచ్చినట్లు—దాన్ని వెనక్కు ఇమ్మంటున్నట్లు మాట్లాడకు. నేను కాకపోతే మరొకరు ... మరొకరు కాకపోతే ఇంకొరు—నేను చేసిన పని చేసేవారు. అందులో నా ప్రత్యేకత ఏమీలేదు ... నేను అనుకున్నదానికి పరిస్థితులు తోడ్పడ్డాయి—ఒక్క దశలో నయితే ఇన్నీ సాధించగలనా అన్పించింది కాని ఆఖరుకు చెయగలిగాను అదే నాకు సంతోషం — నాకు ఎవ్వరూ ఏమీ ఋణపడలేదు .. ఏం ... అందుచేత నేను నీకు ఇప్పుడు చెబుతున్న దానికీ—నువ్వు పెరిగి పెద్దవాడయి, ఎమ్మే పాసవడానికి కించిత్తు కూడా సంబంధం లేదు. నేను నిన్ను శాసిస్తున్నానని భ్రమపడకు ... నువ్వు పెద్దవాడివి. నీ జీవితం నీది. 'ఇది ఇది, అదికాదు'—అని మాత్రమే చెబుతున్నాను. నువ్వేరైలు ఎక్కుతావో, ఏ బాటమీద నడుస్తావో అది పూర్తిగా నీ ఇష్టం! .... నువ్వేం చేసినా నా తమ్ముడివే—!"

"అందరక్కయ్యలూ ఇలాగే ఉంటారా అక్కయ్యా—?"

సరస్వతి లేతగా నవ్వింది. "ఎందుకుండరు బాబ్జీ, తమ్ముళ్లందరూ నీలా మంచివాళ్ళయితే—?"

"ఏం మంచివాడినో—నిన్ను కాదని, నీమాట కెదురాడి—"

"అవునంటే వద్దన్నాను బాబ్జీ! .... దారిని పోయే మూడోవ్యక్తిలా వేలెత్తి చూపెడుతున్నాను. అంతే .... వివాహం గుర్రప్పందెం లాటిది. . గెలుపూ ఓటమీ తేల్చి చెప్పగల్గింది కాలం ఒక్కటే! గెలవకపోయినా, ఓడిపోయినా, కనీసం ఆఖరిదాకా కలిసివుండగల్గితే అదీఒక అదృష్టమే! .... కాబట్టి—కొంతవరకు తెలిసినవాడి వయినప్పుడు, తెలుపు రంగులో ఇంద్రధనుస్సును చూచి, తర్వాత నీ శ్వేవత కాళ్ళు కూడా ఈ భూమ్మీదవేనని అసంతృప్తి చెంది, నీ నిరాశకు మరొక్కరిని కూడా బాధ్యులు చేసి—"

"అక్కయ్యా—నువ్వు ఇన్ని మాటలు ఎందుకు చెబుతున్నావో నాకు తెలియదనుకోకు ... కుముదిని నిప్పులాటి మనిషని నేను భ్రమపడలేదు .. ఆమె తప్పులు నాకు తెలుసు ... పశ్చాత్తప్తురాలయిన వ్యక్తికి అంతరాత్మ కన్న సంఘం విధించగల శిక్ష ఏముంది చెప్పు ... వేలు కాలిన మనిషి ఎపుడూ నిప్పంటే జాగ్రత్తగా వుండి తీరుతుంది ... ఈ విషయా లన్నిటిని నీతో చెప్పగలవాడిని కాను ... కుముదినిని—ఆమె దోషాలతో సహా మనఃపూర్వకంగా స్వీకరించదలుచుకున్నానక్కయ్యా!"

"మంచిది తమ్ముడూ! భగవంతుడు మీ యిద్దరి ప్రక్కనా ఎప్పుడూ వుండాలి—"

"నువ్వెంత మంచిదాని వక్కయ్యా!"

ఇరవైమూడేళ్ల బాబ్జీ నమస్కరిస్తుంటే సరస్వతి కేగోలా అన్పించింది కళ్ళు మూసుకుంది

* * *

"... కనుక అన్నయ్యా! నిన్ను అడుగడుగునా ఇబ్బందిపెట్టి నీ మనసు నొప్పించి, నేనూ ఆవేదన పడలేను. ఆయన కూడా నీలాటివారే. నాలాటి విషపు మొక్కమీద పోయదలచుకున్న ఆయన ప్రేమ అమృతం లాటిది ... నాలోని చీకటి నెరిగి కూడా నన్ను స్వీకరించదలచుకున్న అసామాన్యవ్యక్తికి నే నివ్వగల ప్రతిఫలం ఆయనకు దూరంగా ఉండడమే—! ... నువ్వూ, ఆయనా కూడా చక్కగా భార్యా పిల్లలతో కలకలాడుతుండగా ఎప్పుడో ఒకప్పుడు వచ్చి చూసి పోతాను. నీలాటి అన్నయ్య—ఆయనలాటి దేవుడు తటస్థపడిన నా జీవితం బొత్తిగా అర్థంలేనిది కాదు అన్నయ్యా! .... నేను ఏమీ అయిపోను నా గురించి బెంగపడకు—కుముదిని"

—ఎన్నిసార్లు చదివాడో గుర్తులేదు బాబ్జీకి

"ఏం చెయ్యదలుచుకున్నారు?" అని అడిగాడు డాక్టర్ మధు.

"వెతకదలుచుకున్నాను"—అన్నాడు బాబ్జీ ఉత్తరాన్ని మధు చేతి కిచ్చేస్తూ—

ఏదో చెబుదా మనుకున్న మధు బాబ్జీ మొహంలోని నిశ్చలత చూసి ఆగిపోయాడు—

* * *

రాత్రి ఎనిమిది గంటల వేళ.

మదరాసు సెంట్రల్ స్టేషన్—దీపాలతో, మనుషులతో, శబ్దాలతో, ముహూర్తం సమీపిస్తున్న పెళ్లిపందిరిలా ఉంది ఫుల్‌స్టాప్ లేని పురోహితుడి మంత్రాల్లా గడియారపు ముళ్ళు తిరిగి పోతున్నాయి

మహారాజులా నిల్చునుంది కలకత్తా మెయిలు.

యువరాజులా పిలిచింది కెనేడియన్ ఇంజను.

—"డాక్టర్, నన్నొక మనిషిని చేసి మళ్లీ ప్రపంచంలోకి పంపిస్తున్నారు. ఆఖరుకు ఎలా జరుగుతుందో—" అన్నది సరళ.

"అలా సందేహించకూడదమ్మా సరళా! జీవితం ఎంతో గొప్పది—జీవించడం తెలిసి వుండాలి. అంతే—"

"నన్ను పంపించడానికని వేలూరినుండి మద్రాసు వచ్చారే! అందరూ డాక్టర్ శ్రీనివాసరావులాగే వుంటారా—" అని సరళ నవ్వింది.

"డాక్టర్ సుదర్శనం ఎంత మంచివాడో నీకే తెలుస్తుందిగా!"

"నాకన్నానా?" అంది సరళ అల్లరిగా—

"నర్సులు కాబోయేవారికి ఇంత అహంభావం కూడదు—" అని ప్లాట్‌ఫారమ్మీద నిల్చున్న డాక్టర్ శ్రీనివాసరావ్ అనేసరికి ఇద్దరూకలిసి ఘల్లున నవ్వారు. షాక్ తగిలినట్లు నవ్వు ఆపి మెడ త్రిప్పి చూశాడు శ్రీనివాసరావ్ కంపార్ట్మెంటు కిటికీనుండి బయటకు తొంగిచూసింది సరళ అతడి దృష్టి ముందు కంపార్ట్మెంటువైపు కుండడం గమనించి తనూ చూసింది

—"..నీకు తప్పకుండా కుముదిని కనిపిస్తుంది తమ్ముడూ ... కనిపిస్తుంది! వెళ్ళి ఇద్దరూ కలిసి రండి ..."

—ఎంతటి శబ్దసాగరంలో నయినా శ్రీనివాసరావుని మెరుపుతీగలా తాకగల్గిన స్వరం అది.

అతడి తపస్సు ఫలించింది

సరస్వతి నొసటి తిలకం కుంకుమరాగంతో వెలిగింది. ★

రాముూ — ఒక నెల నుంచి మా ఆవు కనుపించడం లేదురా.

సోముూ—పోని పత్రికలో అయినా ప్రకటన వేయించ లేక పోయావా?

రాముూ—ఏం లాభంరా? ఆవులు ఏమైనా చదువుతాయా, ఏడుస్తాయా?

కోవూరు రామాంజనేయులు శెట్టి
(అనంతపురం)